


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 19.07.2025 | సంపుటి : 2 | సంచిక :166 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI | Saturday | 19.07.2025 | volume : 2 | Issue : 166 | Pages : 8 | Cost : 2/-



03

## హైదరాబాద్‌లో భారీ వర్షం

శుక్రవారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో కురిసిన వర్షంతో పలుచోట్ల భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మారేడ్‌పల్లి పికెట్ ప్రాంతంలో 11.28 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మారేడ్‌పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్‌లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.



## ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు

- మాజీ సిఎం బఘేల్ నివాసలో ఇడి సోదాలు
- సిఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

04

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

## పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

- పదేళ్లలో కేసీఆర్ కట్టలేదు.. ఇప్పుడు మీరు అడ్డుపడడం న్యాయమా?
- రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత ప్రదర్శించండి
- ఏపీ సీఎం చంద్రబాబుకు.. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- విజ్ఞప్తులను వినకపోతే పోరాటానికి తానే నాయకత్వం వహిస్తానని వెల్లడి
- 2034 వరకు పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రిగా ఉంటాడని ధీమా
- జటప్రోలులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన



పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు.

**మహబూబ్‌నగర్:** 'రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలనే మీ ఆలోచన నిజమైతే రోజుకు మూడు టీఎంసీల చొప్పున తరలించే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత ప్రదర్శించండి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి, భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరిస్తే, పాలమూరు బిడ్డలు మిమ్మల్ని గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీమదన గోపాలస్వామి ఆలయంలో పూజలు చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మిగతా 2 లో



## జల వివాదాలపై 12 మందితో కమిటీ

- ఒక్కో రాష్ట్రం నుంచి ఐదుగురు, కేంద్రం తరఫున ఇద్దరిని నియమించే అవకాశం
- తెలంగాణ జాబితాపై నేడు సమీక్షించనున్న మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్:** తెలంగాణ, ఏపీ మధ్య ఉన్న జల వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు కేంద్రం ప్రతిపాదించిన కమిటీలో 12 మంది సభ్యులు ఉండేలా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురి చొప్పున, కేంద్రం తరఫున ఇద్దరు సభ్యులను నియమించాలన్న ప్రతిపాదనల మేరకు కూర్పుపై రాష్ట్రాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 16వ తేదీన దిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ నేతృత్వంలో తెలంగాణ, ఏపీ సీఎంలు భేటీ అయ్యారు. సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి, సీడబ్ల్యూసీ నుంచి ఒక సీఈని కేంద్రం తరఫున ఈ కమిటీలో నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ఒక్కో రాష్ట్రం నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి, ఈఎన్సీతోపాటు మరో ముగ్గురు సంబంధిత బేసిన్లకు చెందిన సీనియర్ ఇంజినీర్లను నియమించనున్నట్లు సమాచారం. తెలంగాణ నుంచి కమిటీకి ప్రతిపాదించనున్న పేర్ల జాబితాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించనున్నారు. సోమవారం నాటికి జాబితాను ఖరారు చేసి కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది.



02

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరినైనా గెలిపించి చూపించండి

**- కేసీఆర్, కేటీఆర్‌లకు మంత్రి పొంగులేటి సవాల్**

'ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారత రాష్ట్ర సమితి నేతలను ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని గతంలో చెప్పాను, మళ్లీ అదే చెబుతున్నాను..వచ్చే ఎన్నికల్లో ఒక్కరినైనా గెలిపించి చూపించండి' అంటూ కేసీఆర్, కేటీఆర్‌లను ఉద్దేశించి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాలు విసిరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం చేస్తున్నారని ఓ మాజీ మంత్రి అంటున్నారని.. కళ్లతో చూస్తే ఇక్కడి అభివృద్ధి కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.



## హైడ్రా చర్యలతో చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

02

## పునరుత్పాదక వనరులతో కాలుష్య రహిత విద్యుత్

- ఈ మేరకు సంస్కరణలు తీసుకొస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



పునరుత్పాదక వనరులతో భవిష్యత్తు మొత్తం కాలుష్య రహిత విద్యుత్ తయారీ చేపట్టేలా ఉత్పత్తి సంస్థలన్నింటిలో సంస్కరణలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు సందర్శన అనంతరం స్థానిక విజయ విహార్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు, పునరుత్పాదక వనరుల వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలోని అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులోని యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. జెన్‌కో సీఎండీ హరీశ్.. ఆయా ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

02



## బీసీని ముఖ్యమంత్రి చేసే దమ్ముందా?

- అలా చేస్తే.. నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్

02



## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

## 25 ఏళ్లలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్




- ఏఐ, సెమీకండక్టర్ల విభాగంలో విప్లవాత్మక మార్పులు
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

02

రానున్న 25 ఏళ్లలో భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనుందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గత పదకొండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా దేశం 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుందని చెప్పారు.



02

## దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర


దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.



03

## ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శలు



04

## వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

# రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం



## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరినైనా గెలిపించి చూపించండి: పొంగులేటి

### - కేసీఆర్, కేటీఆర్‌లకు సవాల్

**బూర్గంపాడు, భద్రాచలం :** 'ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారత రాష్ట్ర సమితి నేతలను ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని గతంలో చెప్పాను, మళ్లీ అదే చెబుతున్నాను..వచ్చే ఎన్నికల్లో ఒక్కరినైనా గెలిపించి చూపించండి' అంటూ కేసీఆర్, కేటీఆర్‌లను ఉద్దేశించి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాలు విసిరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం చేస్తున్నారని ఓ మాజీ మంత్రి అంటున్నారని.. కళ్లతో చూస్తే ఇక్కడి అభివృద్ధి కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. బూర్గంపాడులో శుక్రవారం నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ఏడాదికి రూ.25 వేల కోట్లు చొప్పున రానున్న నాలుగేళ్లలో రూ.లక్ష కోట్లు వెచ్చిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.875 కోట్లు పావలా వడ్డీకి రుణాలు అందించామని వివరించారు. 15 నుంచి 65 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యులయ్యే అవకాశం కల్పించామని చెప్పారు. నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది కార్డుల్లో పేర్లు మార్పులు చేర్పులు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు లింకేజీ ద్వారా 229 స్వయం సహాయక సంఘాలకు రూ.19.18 కోట్లు, 3,341 సంఘాలకు రూ.3.26 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ విద్యాచందన, ఐటీడీఏ పీఓ బి.రాహుల్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

#### సీఎంపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిరాధారం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మంత్రులు ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారని మంత్రి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పంపిణీలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు, భద్రాచలం మండలాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు.

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వడ్డీలేని రుణాలకు సంబంధించిన రూ.344 కోట్ల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. సభలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును ఉద్దేశించి మాట్లాడుతూ.. "పాలమూరు-రంగారెడ్డి, డిండి తదితర ప్రాజెక్టులను అడ్డుకోకండి. నాడు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. బాధ్యతగా ఉండి, మమ్మల్ని బతకనివ్వండి. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనివ్వండి. మా విజ్ఞప్తులను వినకపోతే పోరాటం చేసి సాధించుకునే శక్తి ఉంది. ఆ పోరాటానికి నాయకత్వం వహించే బాధ్యత నేనే తీసుకుంటా. మీరు సీఎంగా ఉన్నప్పుడే భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పనులు ప్రారంభమయ్యాయి. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ కట్టలేదు, ఇప్పుడు మీరు అడ్డుకోవడం న్యాయమా" అని ప్రశ్నించారు.

పదేళ్లు అధికారంలో ఉన్నా ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయని కేసీఆర్ "మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే కేసీఆర్‌కు దుఃఖమెందుకు వస్తుందో తెలియడం లేదు. వాళ్ల పాలనలో జరగని అభివృద్ధి మేము చేస్తుంటే దుఃఖం వస్తోందా? లేకపోతే వెనకబడిన పాలమూరు బిడ్డ పాలన చేస్తుంటే దుఃఖమొస్తోందా? 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు ఓడగొట్టేందుకు నిర్ణయించుకోగా.. ఆయన పాలమూరు నుంచి పోటీ చేస్తే ఇక్కడి వారు గెలిపించి పార్లమెంటుకు పంపించినా ఏమీ చేయలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు జీవో నంబరు 98 అమలు చేసి న్యాయం చేస్తానని నమ్మించి మోసం చేశారు. మీ(కేసీఆర్) కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. గొర్రెలు, చేపల పథకాలను పెట్టి పేదలను ఎదగకుండా చేశారు. మేము అదే బీసీ వర్గాలకు చెందిన వారిని మంత్రిని, ఎమ్మెల్యేలను చేశాం. అంతర్జాతీయ స్థాయిలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి నిరుపేదలను ఐఏఎస్, ఐపీఎస్‌లు చేయాలనే ఆలోచన చేస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ, ఉపకులాలలకు దామాషా పద్ధతిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఇలాంటివి చూడలేక దుఃఖం వస్తోందా? ఈ 2034 వరకు పాలమూరు బిడ్డే సీఎంగా ఉంటాడు.

#### రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తాం

ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టులకు అన్యాయం జరిగింది. రాష్ట్రం వచ్చాకైనా పూర్తవుతాయని భావిస్తే భారత రాష్ట్ర సమితి పాలనలోని పదేళ్లలో ఏ ఒక్కటీ పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కూలిపోయింది. ఇటీవల జూరాల ప్రాజెక్టు గేటు తాడు ఊడిపోతే రాద్ధాంతం చేశారు. వెంటనే బాధ్యతగా రూ.120 కోట్లతో వంతెన మంజూరు చేశాం. వచ్చే రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు సహా ప్రాజెక్టులను పూర్తిచేస్తాం.




డిసెంబరు 9 కల్లా అన్ని ప్రాజెక్టులకు భూసేకరణ చేసి పరిహారం అందిస్తాం. పాలమూరు అభివృద్ధికి సహకరించాల్సిందిపోయి మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి కేసీఆర్‌కు సద్దులు మోస్తున్నారు. పాలమూరు గడ్డ అన్నం తిని మోసం చేస్తున్నారు.

#### నాడు వరి వేస్తే ఉరి అన్నారు..

నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. అదే వరికి నేడు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. తెలంగాణ రైతులు 2.25 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. కేసీఆర్ చేసిన రుణమాఫీ నాలుగు విడతలుగా చేసినా అది వడ్డీకే పోయింది. తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసాగా ఇచ్చాం.

#### మహిళలకు అండగా..

కేసీఆర్, కేటీఆర్‌లు సెల్ఫీలు దిగి, సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు. సోలార్ లాంటి ప్రాజెక్టులను అంబానీ, అదానీలకు కట్టబెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సోలార్ యూనిట్లను మహిళలకు కేటాయించాం. ఆర్టీసీతో ఒప్పందం కుదిర్చి వెయ్యి బస్సులకు యజమానులను చేశాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. శిల్పారామం పక్కన 150 స్టాళ్లు ఏర్పాటు చేయించాం. 118 దేశాల ప్రపంచ సుందరీమణులు వాటిని చూసి అబ్బురపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.

#### కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి

యువతకు ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు కల్పించాం. మా రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేనాటికి లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం. విదేశాలకు వెళ్లి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. లక్ష ఉద్యోగాలు కల్పించాం. పాలమూరు అభివృద్ధి ఆగదు.. కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి, మేము చేసే మంచి పనుల గురించి వినాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సెర్ప్ సీఈవో దివ్య, కలెక్టర్ బదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పునరుత్పాదక వనరులతో కాలుష్య రహిత విద్యుత్

- ఈ మేరకు సంస్కరణలు తీసుకొస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**నల్గొండ :** పునరుత్పాదక వనరులతో భవిష్యత్తు మొత్తం కాలుష్య రహిత విద్యుత్ తయారీ చేపట్టేలా ఉత్పత్తి సంస్థలన్నింటిలో సంస్కరణలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు సందర్శన అనంతరం స్థానిక విజయ విహార్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు, పునరుత్పాదక వనరుల వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలోని అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులోని యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. జెన్‌కో సీఎండీ హరీశ్.. ఆయా ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

#### భారత రాష్ట్ర సమితి మొద్దు నిద్ర వల్లే..

పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి నేతల మొద్దు నిద్ర కారణంగా కృష్ణా, గోదావరి జలాల్లో వాటాలు తేల్చుకోలేకపోయామని భట్టి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారత రాష్ట్ర సమితి గొప్పగా చెప్పుకొంటున్న 'రివర్స్ పంప్ స్టోరేజీ టర్బైన్ ఆపరేటింగ్ టెక్నాలజీ'ని కాంగ్రెస్ హయాంలో హైడల్ పవర్ ప్రాజెక్టులో 1978లోనే ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. 2029-30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సౌరశక్తితోపాటు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీపైనా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం బుద్ధవనం సందర్శించి ధ్యాన మందిరంలో జ్యోతిని వెలిగించి ప్రాజెక్టు వీడియోలను తిలకించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసనసభ్యులు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

**జనగామ, జులై 18:** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు.

## 25 ఏళ్లలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ఏఐ, సెమీకండక్టర్ల విభాగంలో విప్లవాత్మక మార్పులు
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్




**హైదరాబాద్:** రానున్న 25 ఏళ్లలో భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనుందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గత పదకొండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా దేశం 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుందని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ 85వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో చేపట్టిన వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి, పరిశ్రమల స్థాపన, విమానాశ్రయాలు, రహదారులు, తదితర అభివృద్ధి పనుల వల్లే ఈ మార్పు సాధ్యమైందన్నారు. కృత్రిమమేధ(ఏఐ), సెమీకండక్టర్ల విభాగంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని.. వీటిలో దేశం కీలకపాత్ర పోషించబోతోందని చెప్పారు. 270 వర్సిటీల్లో విద్యార్థులకు సెమీ కండక్టర్ల సాంకేతికతపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంటూ ఇందులో కేశవ మెమోరియల్ సంస్థ భాగం కావాలన్నారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. దేశంలో పేదల జీవితంలో మార్పు తీసుకొచ్చేలా మౌలిక వసతుల కల్పన జరుగుతోందని చెప్పారు. విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు పెరుగుతున్నాయి.. అమెరికా, ఆస్ట్రేలియా వెళ్లి చదవాలనే రోజులుపోయి అక్కడి విద్యార్థులే ఇక్కడ చదివే రోజులు రాబోతున్నాయని చెప్పారు. కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పట్నా హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు జె.నర్సింహారావు, కార్యదర్శి డా.ఎ.వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎల్.ప్రభాకర్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

#### నేడు రైల్వే మంత్రి విండో ఇన్‌స్పెక్షన్

**హైదరాబాద్:** శంకర్‌పల్లి నుంచి కాజీపేట వరకు ఉన్న మార్గాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ శనివారం పరిశీలించనున్నారు. ఆయన వెంట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా ఉంటారు. ఉదయం ఐఐటీ హైదరాబాద్ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం శంకర్‌పల్లి రైల్వేస్టేషన్‌కు వెళతారు. అక్కడి నుంచి ప్రత్యేక రైల్లో బయల్దేరి కాజీపేట వరకు రైలు నుంచి విండో ఇన్‌స్పెక్షన్ చేస్తారు. రైల్వే ట్రాక్, సిగ్నలింగ్ వ్యవస్థ, లెవెల్ క్రాసింగ్ గేట్లు.. ఇలా భద్రతకు సంబంధించిన పలు అంశాల్ని మంత్రి పరిశీలించనున్నారు. ద.మ.రైల్వే అధికారులతో జోన్‌కు సంబంధించిన అంశాలను చర్చించనున్నారు. కాజీపేటలో రైలు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారు. అనంతరం కాజీపేట నుంచి కాచిగూడ చేరుకుని, కాచిగూడ-జోధ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారు.

## కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

- రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
- రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
- కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్, జులై 18 :** కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె-టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ-ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టు-కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ-ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీ-ఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ-ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు-ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ-ఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లున్నారన్నారు. ఫస్ట్ -టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, జులై 18:** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# బీసీని ముఖ్యమంత్రి చేసే దమ్ముందా?

- అలా చేస్తే.. నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్

**మెదక్, జులై 18 :** బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్‌రెడ్డికి బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు.



**బీజేపీ అవినీతి రహిత పాలన**

దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించిన కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- పనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి



**హైదరాబాద్, జులై 18 :** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

### విచారణ నిలిపివేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 18 :** భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరత గతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

## పిడుగుపాటుకు యువకుడు మృతి

**జయశంకర్ భూపాలపల్లి, జులై 18 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్ధంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి



**జనగామ, జులై 18 :** జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. కేంద్ర మంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నా రంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనం గా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

- దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో?
- నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల



**హైదరాబాద్, జులై 18 :** సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలో కి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరా బాద్‌లోని గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్ లో డ్రగ్స్ కారణంగా చనిపోయి నట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిం దెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నా రు. కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపిం చింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చిం చేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్దాలు ఆడిన శిశుపాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి ఆబద్దాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు. కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా? దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.



## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

### పాల్గొని పూజలు చేసిన కమిషనర్ తదితరులు

**హైదరాబాద్, జులై 18 :** మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.





## హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్:** శుక్రవారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో కురిసిన వర్షంతో పలుచోట్ల భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మారేడ్‌పల్లి పికెట్ ప్రాంతంలో 11.28 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మారేడ్‌పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్‌లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బోయిన్‌పల్లిలో 11.10 సెం.మీ నాచారంలో 10.05 సెం.మీ, ఉప్పల్, మల్కాజ్‌గిరిలో 10 సెం.మీ, ముసారాంబాగ్‌లో 9.8 సెం.మీ, మల్కాజ్‌గిరి అడ్డగుంటలో 9.7 సెం.మీ, బండ్లగూడలో 9.53 సెం.మీ, ఓయూలో 8.95 సెం.మీ, అంబర్‌పేట, కుత్బుల్లాపూర్‌లో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బార్కాస్, కందికల్‌గే ట్‌లో 8.55, అంబర్‌పేటలో 8.45, కుత్బుల్లాపూర్‌లో 8.25, ఫూల్‌బాగ్‌లో 8.15, జవహర్‌నగర్‌లో 8, బతుకమ్మకుంటలో 7.93, ఆనంద్‌బాగ్, విద్యానగర్, భోలక్‌పూర్‌లో 7.8, మెట్టుగూడలో 7.78, మాదాపూర్‌లో 7.58, కూకట్‌పల్లిలో 7.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది.





## సంపాదకీయం

# భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!




కాళేశ్వరంపై కట్టుకథలు.. ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు.. కారు రేసింగ్‌పై దబాయింపులు.. అప్పులపై కాలర్ ఎగవేతలు.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా

పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ది తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు.

విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు.

ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గింఉకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

# హామీల అమలుతో రేవంత్ సత్తా

- పథకాలను గట్టెక్కించే యత్నం
- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

**హైదరాబాద్, జూలై 18 :** ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని



మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్దమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

# ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శలు

**ఖమ్మం, జూలై 18 :** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్తా చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి



సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



# ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు

- మాజీ సిఎం బఘేల్ నివాసలో ఇడి సోదాలు
- సిఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

**రాయ్‌పుర్, జూలై 18 :** ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసం చెట్లు- కూలుస్తున్న అంశాన్ని మేం లేవనెత్తాం. వెంటనే మా ఇంటికి ఈడీని పంపించారు. నా కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జూలై 18 :** రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్ల



తో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.



# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

### రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, జూలై 18 :** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది.



## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో అందరు భాగస్వామ్యం కావాలి

- మాజీ ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీకాంత్ రెడ్డి
- గుడి నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం అందజేత

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్ :** ఆంజనేయస్వామి గుడి నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని మాజీ ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా శుక్రవారం రూ.2 లక్షల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల నిర్మాణం, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. దేవరంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో తాము పాలుపంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నరహరిరెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, స్థానిక నేతలు ఎ రవీందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, రాజు, నరేందర్ రెడ్డి, శంకర్, గోవర్ధన్ రెడ్డి, ముకుందరెడ్డి, డి మధుసూదన్ రెడ్డి, ఆనందం చారి, అనంత్‌రెడ్డి, బాల్ రెడ్డి, మల్ రెడ్డి, ఎ వెంకట్ రెడ్డి, ఎ మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆధార్ నమోదుకు కేంద్రాల ఏర్పాటు

**మోత్కూరు రాజముద్ర న్యూస్ :** విద్యార్థులు ఆధార్ నమోదుకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నామని ఎంఈఓ గోపాల్ రెడ్డి అన్నారు. మోత్కూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న ఆధార్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కొత్త ఆధార్ నమోదు తో పాటు ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆధార్ నవీకరణ కోసం ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కూడా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతు, జిల్లా సమన్వయకర్త రూపని మహేష్ ఆపరేటర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

### టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా

**బీబీనగర్, రాజముద్ర న్యూస్ :** బీబీనగర్ మండల వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియ ఓన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున బీబీనగర్ మండల కేంద్రం లో ప్రెస్ క్లబ్ (ప్రింట్, ఎలక్ట్రానిక్)లో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పకి ని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్టలకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మంచాల. అనిల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, మొహమ్మద్. నబి పాల్గొన్నారు.



## శ్రీశ్రీ పోచమ్మ తల్లి చతుర్థి(4వ) వార్షికోత్సవాలు



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్ :** శేరిలింగంపల్లి మండలం హఫీజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి చతుర్థి వార్షికోత్సవాలను పోచమ్మ తల్లి ఆలయ కమిటీ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, స్టాండింగ్ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో బాలిం గ్ గౌతమ్ గౌడ్, హేమంత్ గౌడ్, శ్రీనివాస్, కాలనీవాసులు. నరేందర్, గోపాల్, మహే ష్, కేశవ, యాదగిరి, అశోక్, రాజు, మల్లని రాజు, హైటెక్ లోకేష్, బాలేష్, శ్యామ్, నవీన్, మాణిక్ రావు, దాత్రిగౌడ్, జ్ఞానేశ్వర్, జగన్, ధనరాజ్, తదితరుల తో పాటు వివిధ కాలనీ వాసులు అమ్మ వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వసతి గృహాల్లోకి వర్షం నీరు





### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**చేవెళ్ళ, రాజముద్ర న్యూస్ :** చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణ వర్షం నీటితో మునిగింది. శుక్రవారం కురిసి న వర్షానికి నీరు నిండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ఎత్తుగా ఉండడంతో బయట నీరు కూడ హాస్టల్లోకి చేరి మోకాలి లోతు వరకు నీరు నిండింది. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోని, వర్షపు నీరు నిల్వకుండ చుడాలని వారు కోరుతున్నారు.

## సర్పన్‌పల్లి ప్రాజెక్టు కాలువలపై మరమ్మతులు చేపట్టాలి

- ప్రాజెక్టు కింద పంటలు పండిస్తున్న రైతులను ఆదుకోవాలి
- సిపిఎం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘుల ఆధ్వర్యంలో సర్పాన్ పల్లి ప్రాజెక్టు కింద ఉన్న గొట్టిముక్కల, ద్యాచారం, సర్పాన్ పల్లి తదితర గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్పలు మాట్లాడుతూ... సర్పాన్ పల్లి ప్రాజెక్టు కింద రెండు గేట్లున్నవి 2తూములు పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి అన్నారు. ఎడమ కాలువ, కుడి కాలువల కింద 3300 ఎకరాలవరకు సాగునీరు, 0.3టీఎంసీ కెపాసిటీ ఉంది. ఎడమవైపు కాల్వ కింద గొట్టిముక్కుల, ద్యాచారం, అంతరం ఐనాపుర్ గ్రామాలకు 300ఎకరాలకు వరకు సాగునీరు అందించాలి, కుడికాలువ కింద గొట్టిముక్కల, ద్యాచారం సర్పాన్ పల్లి, నాసన్ పల్లి, తరిగోపుల గ్రామాలకు 3000వేల ఎకరాల వరకు సాగునీరు అందించాలి కానీ 20ఏండ్లుగా కాలువలు పుటికలు తియ్యడం లేదని పేర్కొన్నారు. మరమత్తులు చేసినట్లు డబ్బులు బిల్లులు తీసుకుంటున్నారని ఆరోపించారు. తూములవద్ద బారి లీకేజీల ఉన్న, ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేదని అన్నారు. రైతులకు నీళ్లు అందుతున్నాయా లేదా అనే పరిస్థితి తెలుసుకోలేని దుస్థితిలో అధికారులు ఉన్నారని పేర్కొన్నారు.



ఇరిగేషన్ కార్యాలయంలో అధికారులు ఉన్నప్పటికీ ప్రాజెక్టుల పై పర్యవేక్షణ కరువైందని తెలిపారు. కాలువలలో పుటికలు తీయడంలో, బారి లీకేజీలు పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. లీకేజీలు అధికంగా ఉన్న ప్రాజెక్ట్ నుండి కిందికి వచ్చే సాగునీరు లీకేజీల వల్ల వాగులలో కాలువలో నీరు వృధా ఎల్లిపోతున్నది రైతులు లబోదిబో అంటున్న పట్టించుకునే నాధుడే లేదన్నారు. ఎడమ కాలువ కింద మూడు ప్రాంతాలలో సిమెంటు, ఇనుప రేకులతో వాగులపై డ్యాములు నిర్మించారు, 20 ఏళ్లుగా నీరు బారీగా వృధాగా లీకు అవుతున్న అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆరోపించారు. సాగునీరు వృధాగా కాలువలో పోతున్నయని అయగ్రమాల రైతులు జిల్లా కలెక్టర్లకు, ఎమ్మెల్యేకు లకు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్, స్పీకర్ వెంటనే ప్రాజెక్ట్ కింద ఉన్న గ్రామాలను సందర్శించి రైతులకు సాగునీరు అందే విధంగా కాలువలలో పూటికలు తీయాలని, లీకేజీలో మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కింద సాగు చేసుకుంటున్నా రైతులందరికీ సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ కాలువల పరివేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇరిగేషన్ ఈ ఈ, ఏ ఈ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, కొత్త అధికారులను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిచో ఇరిగేషన్, జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామనీ ప్రభుత్వానికి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యూ.బుగ్గప్ప, రైతులు, నాయకులు లక్ష్మయ్య, వెంకటయ్య, దశరథ్, వెంకటేష్, అంజయ్య, జంగయ్య, నర్సింలు, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కెపల్లి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

- 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య



**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** శుక్రవారం రోజు పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన ఎన్కెపల్లి రైతుల 14వ రోజు రిలే దీక్షలకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ.. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి వార్డులో సర్వే నెంబర్ 180 లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ గోశాలకు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తరతరాలుగా ఆ భూమిని నమ్ముకుని జీవనాధారం పొందుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రాబందుల లాక్కొని, బడా కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తుందన్నారు. అదే బలిసిన వారి జోలికి వెళ్లడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పోరంపోగు, చెరువు శిఖం ఇలా అనేక ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కబ్జాలు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. అలాంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్ల దగ్గరికి రెవెన్యూ యంత్రాంగం పోకుండా పేదలు, దళితులు సాగు చేసుకుంటున్న భూమిని లాక్కోవాలని చూస్తే సిపిఎం ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ... పటేల్ పట్వారిలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల పేదలకు, దళితులకు రెండు ఎకరాలు, మూడెకరాల భూమి వచ్చిందని, ఫలితంగా పేదలు ఆ భూములపై జీవనాధారం కొనసాగిస్తుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములు లాక్కొని ప్రైవేట్ గోశాలలకు అప్పజెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గోవులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఆ గోవులను ఎన్కెపల్లి పేద రైతులకు దానం చేస్తే వారే వాటి పోషణ చూసుకుంటారని అన్నారు. గోశాల పేరుతో పేదల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, సిఐటియు మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చరణ్‌గౌడ్, రేష్వంత్ పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులను గుర్తించండి : సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ఉద్యమకారులు తిరుగుబాటు చేసి అనేక పోరాటాల తోటి రాష్ట్రాన్ని సాధించి పెడితే నేడు అనేకమంది నకిలీ ఉద్యమకారులు ఉద్యమకారుల పేరుతో ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వం వెంటనే నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. త్యాగాలు చేసినఉద్యమకాలను గుర్తించి నకిలీ ఉద్యమకారులను ఇంటికి సాగనంపాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమంతో సంబంధం లేని వారు త్యాగాలు అంటే ఏమిటో తెలియని వారు నేడు ఉద్యమకారులుగా రంగ ప్రవేశం చేయడం నిజమైన ఉద్యమకారులను అవమాన పరచడమేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోలీసుల లాఠీ దెబ్బతిని తుపాకీ తూటాలకు త్యాగాలు చేసి జైలు జీవితాలు గడిపి జై తెలంగాణ అంటూ బలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను వెంటనే గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం

### ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట రాజముద్ర న్యూస్:** అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ నందు ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఆలేరు నియోజకవర్గంలో కొత్తగా 5,600 రేషన్ కార్డులు మంజూరీ చేయడం జరిగిందని, 15,632 యూనిట్లు మొత్తం 18,640 మంది సుమారు ఆలేరు నియోజకవర్గంలోనే 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు. ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యం తో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం అవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళ సంఘాలకి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెల లోనే రైతులకు రైతు భరోసా ఇచ్చామన్నారు. భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతులు సన్న రకం వడ్లు పండించిన వారికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామన్నారు. అవే సన్న బియ్యం రైస్ మిల్లులకు తరలించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు, మోత్కూరు మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, విమల వెంకటేష్, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఆలేరు నియోజకవర్గం తహసీల్దార్ లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మదర్సాబ్ మౌలాలి దర్గాను దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**వలిగొండ రాజముద్ర న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహ్మద్ ఖాజా, జానీపాష సోదరుల ఇంటిలో (జిందా షావలి మదార్ సాబ్ హైమద్ రసూలుల్లా ఉర్సు కందూరు) ఉత్సవాలలో భాగంగా మదర్సబ్ మౌలాలి అమ్మవార్లను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మండల తహశీల్దార్ దశరథ, మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన బాలస్వామి, సహదేవ్, పంతంగి రాజు, సిరికొండ భిక్షపతి, బందారపు నవీన్, మహమ్మద్ ఆశ్రాఫ్, తంబల్లపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## భర్తతో శృంగారానికి నిరాకరించినా
# విడాకులు ఇవ్వొచ్చు : బాంబే హైకోర్టు



**న్యూఢిల్లీ:** విడాకుల అంశానికి సంబంధించి బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భర్తతో శృంగారానికి నిరాకరించడం, వివాహేతర సంబంధాలున్నాయని అతడిని అనుమానించడం క్రూరత్వం తో సమానమని స్పష్టం చేసిం ది. విడాకులు పొందేందుకు వీటిని కారణాలుగా పేర్కొనవ చ్చని తెలిపింది. ఫ్యామిలీ కోర్టు మంజూరు చేసిన విడాకులను సవాలు చేస్తూ ఓ మహిళ వేసిన పిటిషన్‌ను ఈ సందర్భంగా తోసిపుచ్చింది. విడాకులకు అనుమతిస్తూ ఫ్యామిలి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తనకు నెలకు రూ.లక్ష భరణం చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ రేవతి మోహితే డెరే, జస్టిస్ నీలా గోఖలేల ధర్మాసనం విచారించింది. తోటి ఉద్యోగులు, అతడి స్నేహితుల ముందు ఆమె ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని భావించాల్సి వస్తుందని పేర్కొంది. అంతేకాకుండా దివ్యాంగురాలైన భర్త సోదరి, ఆయన కుటుంబీకుల పట్ల ఉదాసీనత చూపించడం కూడా అతడి బాధకు కారణాలుగా అభిప్రాయపడింది. 2013లో వివాహం చేసుకున్న ఆ జంట.. ఆ ఏడాది తర్వాతి నుంచి విడివిడిగా ఉంటోంది. శృంగారానికి నిరాకరించడంతోపాటు వివాహేతర సంబంధాలున్నాయని అనుమానిస్తూ వేధిస్తోందని.. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగుల ముందు ఇబ్బంది పెడుతూ మానసిక వేదనకు గురి చేస్తోందని భర్త ఆరోపించాడు. పుట్టింటికి వెళ్లిపోయినప్పటి నుంచి తనను పట్టించుకోవడం లేదని వాపోయాడు. ఇలా భార్య ప్రవర్తనతో తీవ్ర వేదనకు గురవుతున్నానని, విడాకులు మంజూరు చేయాలని కోరుతూ 2015లో పుణెలోని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు అనుమతించింది. దీనిని సవాలు చేస్తూ ఆ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురయ్యింది. అయితే, అత్తమామలు మాత్రమే తనను వేధించారని, భర్తపై తనకు ప్రేమ ఉందని, విడిపోవాలని కోరుకోవడం లేదని భార్య పిటిషన్‌లో పేర్కొనడం గమనార్హం.




## ఇస్లాంపుర్ ఇక ఈశ్వర్‌పుర్..
# మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం

**ముంబయి:** మహారాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సంగ్లీ జిల్లాలోని ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్పు చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఛగన్ భుజ్‌బల్ అసెంబ్లీ వేదికగా శుక్రవారం ప్రకటించారు. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆమోదం కోసం కేంద్రానికి పంపనున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో ఇప్పటికే ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీనగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మారుస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా,, కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్చాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హిందుత్వ సంస్థ శివ్ ప్రతిష్ఠాన్ మరోసారి ఈ అంశంపై కలెక్టరేట్‌లో విజ్ఞాపన పత్రం అందజేసింది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేరు మార్పునకు ఆమోదం తెలిపింది. ఇస్లాంపుర్ పేరు మార్చాలన్న డిమాండ్ 1986 నుంచి పెండింగ్‌లో ఉందని శివసేన నేత ఒకరు తెలిపారు.

# దిల్లీ, బెంగళూరు స్కూళ్లలో బాంబు భయం..



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీ, కర్ణాటకలోని బెంగళూరులో డజన్ల కొద్దీ స్కూళ్లకు నేడు బాంబు బెదిరింపులు వచ్చాయి. తొలుత నేటి ఉదయం దేశ రాజధానిలోని 20 పాఠశాలలకు హెచ్చరికలు అందాయి. తొలుత రోహిణి సెక్టార్-3లోని అభినవ్ పబ్లిక్ స్కూల్ వీటిని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మాండ్ గ్లోబల్ స్కూల్‌కు బెదిరింపులు అందాయి. దీనికి గత మూడు రోజుల్లో రెండుసార్లు ఇలాంటి హెచ్చరికలు వచ్చినట్లు ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పేర్కొన్నారు. దిల్లీ పోలీసులకు కూడా ఓ బెదిరింపు లేఖ వచ్చింది. "హలో.. నేను పలు స్కూళ్లలో బాంబులను అమర్చాను. వాటిని బయటకు కనిపించనీయకుండా జాగ్రత్తలు తీసుకొన్నా. ఒక్కర్ని కూడా వదిలిపెట్టను.. అందరినీ హతమారుస్తా. టీవీలో ఆ వార్తలు చూసినప్పుడు మనస్ఫూర్తిగా నవ్వుకొంటాను. ఆ తర్వాత నా చేయి, గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకొంటాను" అంటూ పేర్కొన్నాడు. వారం రోజుల వ్యవధిలో దిల్లీ స్కూళ్లకు ఇలాంటి హెచ్చరికలు రావడం ఇది నాలుగోసారి.

### కర్ణాటకలో కూడా..

బెంగళూరు నగరంలో కూడా శుక్రవారం ఉదయం పలు పాఠశాలల్లో బాంబులు ఉన్నట్లు ఈమెయిల్స్ వచ్చాయి. దీంతో ఆయా ప్రాంతాలకు బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్ బృందాలను పంపించారు. వీటిల్లో చాలా వరకు రాజేశ్వరీ నగర్, కెంగెరీ ప్రాంతాల్లో ఉన్నాయి. ఇప్పటివరకు గాలింపు బృందాలకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన కొన్ని గంటల్లోనే ఇక్కడ కూడా అటువంటివే రావడం గమనార్హం. ఇవన్నీ ఒకే ఐడీ నుంచి వచ్చాయి. మూడ్రోజుల క్రితమే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని పేల్చేస్తామని కొందరు హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బాంబు పేలుళ్లు సంభవిస్తాయని "కామ్రేడ్ పినరయి విజయన్" పేరుతో ఉన్న మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశం వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాంబుస్క్వాడ్ బృందాలు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని.. అవి నకిలీ బాంబు బెదిరింపు అయి ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు అదేరోజు దేశ రాజధాని దిల్లీలో, దిల్లీ యూనివర్సిటీకి చెందిన సెయింట్ స్టీఫెన్స్ కాలేజ్‌లకు, సెయింట్ థామస్ స్కూల్‌కు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను ఖాళీ చేయించి.. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి.

# నిమిషానికి 700 బుల్లెట్లు ఫైర్

## 'ఏకే 203' భారత్ కా 'షేర్'..



**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని ఎగదోస్తోన్న దాయాది పాకిస్థాన్ ఒకవైపు, సరిహద్దుల వద్ద ఏదోఒకరకంగా చికాకుపెట్టే డ్రాగన్ ఇంకోవైపు.. ఇలాంటి తరుణంలో భారత సైన్యం తన ఆయుధశక్తిని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటోంది. ఈనేపథ్యంలో కలాష్నికోవ్ సిరీస్‌లో అత్యాధునికమైన ఏకే-203 రైఫిళ్లు అనుకున్న సమయానికంటే ముందే ఆర్మీకి అందనున్నాయి. నిమిషానికి 700 రౌండ్లు ఫైర్ చేయగల సామర్థ్యం ఈ రైఫిల్ సొంతం. అలాగే ఇది 800 మీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించగలుగుతుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీలో భారత్-రష్యా భాగస్వామ్యంతో ఏర్పాటైన ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 'షేర్' పేరుతో ఏకే-203 రైఫిళ్లను తయారుచేస్తోంది. వాస్తవానికి రూ.5,200 కోట్ల కాంట్రాక్టులో భాగంగా 2032 అక్టోబరు నాటికి 6,01,427 ఏకే 203 రైఫిళ్లను అందజేయాల్సి ఉంది. కానీ, అనుకున్న సమయానికి 22 నెలల ముందు అంటే 2030 నాటికే వీటిని భద్రతా దళాలకు ఇచ్చేస్తామని ఐఆర్ఆర్‌పీఎల్ సీఈఓ-మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎస్.కె.శర్మ తాజాగా వెల్లడించారు. "ఇప్పటికే దాదాపు 48 వేల రైఫిళ్లను ఇచ్చేశాం. రెండు నుంచి మూడు వారాల్లోగా మరో 7 వేల రైఫిళ్లు అందజేస్తాం. డిసెంబరు నాటికి 15 వేల రైఫిళ్లు అదనంగా ఇస్తాం" అని ఆయన వెల్లడించారు. ఏకే-47, ఏకే-57తో పోల్చుకుంటే ఈ 'షేర్' తుపాకీలు అత్యాధునికమైనవి. కలాష్నికోవ్ సిరీస్‌లో ప్రమాదకరమైనవి కూడా. కొన్ని దశాబ్దాలుగా సాయుధ దళాలు ప్రముఖంగా వినియోగించే ఇన్సాస్ రైఫిళ్ల స్థానంలో ఆర్మీ వీటి వినియోగం పెంచనుంది. ఇన్సాస్ రైఫిల్ కాలిబర్ 5.62 ఎంఎం కాగా..7.62 ఎంఎం కాలిబర్‌తో వీటిని రూపకల్పన చేశారు. ఇక ఈ తుపాకీ బరువు 3.8 కేజీలు కాగా.. ఇన్సాస్ 4.15 కేజీల బరువుంటుంది. పొడవు కూడా తక్కువే. షేర్ పొడవు 705ఎంఎంగా ఉంది. సరిహద్దుల్లో మరీ ముఖ్యంగా నియంత్రణ రేఖ, వాస్తవాధీన రేఖ వెంబడి పహారా కాస్తున్న మన సైనికుల చేతికి ఇవి అందితే.. మన బలగాల పోరాట సామర్థ్యం బలోపేతం కానుందని రక్షణ రంగ నిపుణులు వెల్లడిస్తున్నారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి మసూద్ అజార్..?



**పాకిస్థాన్:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతో పాటు.. మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి. బాహ్య ప్రపంచం నుంచి దూరంగా ఉండాలంటే.. జైషే చీఫ్‌నకు పీవోకేకు మించిన ప్రదేశం లేదు. సహజసిద్ధమైన పార్కులు, సరస్సులతో ప్రశాంతంగా ఉంటుంది. ఇటీవల పాక్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మసూద్ అఫ్గానిస్థాన్‌లో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు పాక్ సిద్ధంగా ఉందన్నారు. అల్‌జజీరా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జైషే మహమ్మద్ సంస్థ నేత మసూద్ అజార్ తమ దేశంలో లేడని, ఒక వేళ ఉన్నట్లు భారత్ కచ్చితమైన సాక్ష్యాలు సమర్పిస్తే అతణ్ని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. లష్కరే తయ్యిబా అధిపతి హాఫీజ్ సయీద్, జైషే మహమ్మద్ (జేఎం) చీఫ్ మసూద్ అజార్‌లను భారత్‌కు అప్పగించడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. "హాఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతను కస్టడీలోనే ఉన్నాడు. మసూద్ అజార్ ఎక్కడున్నాడో మాకు తెలియదు. అఫ్గానిస్థాన్‌లో ఉన్నాడేమో. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే అతడిని అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు" అని భుట్టో పేర్కొన్నారు. జైషే సంస్థ ఆన్‌లైన్ ఖాతాలు ఇంటెలిజెన్స్ వర్గాలను తప్పుదోవ పట్టించేలా పలు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలో పాత ఆడియోక్లిప్‌ను రీసైకిల్ చేసి ఆన్‌లైన్‌లో పబ్లిష్ చేయడం వంటి వాటికి పాల్పడుతున్నాయి. అయినా నిఘా వర్గాలు మాత్రం జాగ్రత్తగా అతడి కదలికలపై దృష్టి సారించాయి. భారత్‌లో పలు ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం ఉంది. 2016లో పఠాన్‌కోట్ ఎయిర్ బేస్, 2019 పుల్వామా దాడికి జైషే పాల్పడింది.

# ఒమన్‌లో సరికొత్త వర్క్ రూల్స్..

## ఈ నిపుణులకు సర్టిఫికేషన్ తప్పనిసరి..



**ఒమన్:** గల్ఫ్ దేశమైన ఒమన్‌లో వర్క్ రూల్స్‌లో భారీ మార్పులు తీసుకొచ్చారు. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీ నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. ముఖ్యంగా కొన్ని రంగాల ప్రొఫెషనల్స్ కచ్చితంగా సర్టిఫికేషన్ చేయించుకోవాలి. ఇంజినీర్లు కచ్చితంగా ఒమన్ సొసైటీ ఆఫ్ ఇంజినీర్స్ క్లాసిఫికేషన్ సర్టిఫికెట్‌ను.. సెక్టార్ స్కిల్ యూనిట్ ఆమోదంతో పొందాలి. వర్క్‌పర్మిట్ పునరుద్ధరించుకోవడానికి ముందే దీనిని తీసుకోవాలి. ఇక సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 20 రకాల అకౌంటింగ్, ఫైనాన్షియల్ విభాగాల్లో పనిచేసేవారు కచ్చితంగా ఇలాంటి ధ్రువీకరణే తీసుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో అకౌంట్స్ టెక్నిషియన్స్, అసిస్టెంట్ ఎక్స్‌టర్నల్ ఆడిటర్, అసిస్టెంట్ ఇంటర్నల్ ఆడిటర్, ఇంటర్నల్ ఆడిటర్, ఎక్స్‌టర్నల్ ఆడిటర్, కాస్ట్ అకౌంటెంట్, క్రెడిట్ ఎనలిస్ట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్, అకౌంట్స్ మేనేజర్, ట్యాక్స్ మేనేజర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, ఎక్స్‌టర్నల్ ఆడిట్ మేనేజర్, ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, సీనియర్ ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, హెడ్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, ఎక్సటర్నల్ ఆడిట్ పార్ట్‌నర్, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి. దీంతోపాటు యజమానులు, విదేశీ ఉద్యోగులు వర్క్‌పర్మిట్ కోసం ఈపోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన క్రెడెన్షియల్స్ లేని వారికి వర్క్‌పర్మిట్ జారీ లేదా పునరుద్ధరణ జరగదు. గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్‌లోని దేశాల్లో పని చేసే వారిలో నైపుణ్యాలను పెంచడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో ఇలాంటి చర్యలే అమలు చేస్తున్నారు. ఇక ఒమన్.. ఇంజినీర్లు, అకౌంటెంట్ వృత్తి నిపుణులను సర్టిఫికేషన్‌తో లేబర్ మార్కెట్‌లో నైపుణ్యాలను మరింత పెంచుతోంది. ఇందుకోసం కచ్చితమైన డెడ్‌లైన్, డిజిటల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటి చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలతో యజమానులు కూడా దేశంలో నిరాటంకంగా తమ పనులు చేసుకోవడానికి అవకాశం లభిస్తుంది. వృత్తి నిపుణులు కూడా తమ ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా పని చేసుకోవచ్చు.

## జాతీయ భద్రత దృష్ట్యా
# భారత వాహనాలపై పన్నులు

### అమెరికా



**వాషింగ్టన్ :** తాము భారత్ ఆటోమొబైల్, విడిభాగాలపై విధిస్తున్న పన్నులు ప్రపంచ వాణిజ్యసంస్థ నిబంధనల ప్రకారం రక్షణాత్మక వైఖరి కిందకు రావని అమెరికా తేల్చిచెప్పింది. తమ దేశ జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని మాత్రమే వాటిని విధించినట్లు పేర్కొంది. వీటిపై భారత్ ఎటువంటి ప్రతీకార సుంకాలు విధించడానికి అవకాశం లేదని వెల్లడించింది. ఈమేరకు వాషింగ్టన్ డబ్ల్యూటీవోకు సమాచారం తెలియజేసింది. "ట్రంప్ తీసుకొన్న చర్యలు రక్షణాత్మక వైఖరి కాదు" అని వెల్లడించింది. ఈమేరకు గురువారం ప్రపంచ వాణిజ్య సంస్థకు వెల్లడించింది. అంతేకాదు.. డబ్ల్యూటీవో అగ్రిమెంట్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద చేపట్టాల్సిన చర్యలను భారత్ పాటించడం లేదని ఆరోపించింది. అమెరికా సెక్షన్ 232 టారిఫ్‌లను చర్చించదని ఎందుకంటే తాము వీటిని రక్షణాత్మక చర్యలుగా చూడటం లేదని వెల్లడించింది. మరోవైపు భారత్ మాత్రం తమకు టారిఫ్‌లు విధించే హక్కు ఉందని తేల్చిచెప్పిం ది. దీంతోపాటు అమెరికా విధించిన అదనపు పన్నుల వల్ల దేశీయ ఆటోమొబైల్, విడిభాగాల పరిశ్రమకు హాని జరుగుతో ందని పేర్కొంది. ఇక న్యూదిల్లీ కూడా కొన్ని రాయితీలపై సస్పెన్షన్ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. కానీ, అవి ఏంటో మాత్రం బహిర్గతం చేయలేదు. 2019లో కూడా అమెరికాకు చెందిన 28 ఉత్పత్తులపై భారత్ ప్రతీకార సుంకాలు విధించిం ది. వీటిల్లో బాదం, యాపిల్స్, కెమికల్స్ ఉన్నాయి. ట్రంప్‌నకు మద్దతుదారులుగా ఉన్న రైతులపై వీటి ప్రభావం పడేలా భారత్ చూసుకొంది. ఇక నెల మొదట్లో భారత్ ప్రతీకార సుంకాలను ప్రతిపాదించింది. అయితే జులై 10వ తేదీన దీనిని మరోసారి రివైజ్ చేసింది. ఈసారి భారత్ స్టీల్, అల్యూమినియం దిగుమతిపై అమెరికా ప్రతిపాదించిన పన్నులను కూడా పరిగణనలోకి తీసుకొంది. అమెరికా తొలుత అల్యూమినియం, స్టీల్, డెరివేటివ్ ఆర్టికల్స్‌పై 25శాతం పన్ను విధించిన విషయం తెలిసిందే. దీనిని జూన్ 3న 50శాతానికి చేర్చింది.



## నిమిష ప్రియ కేసు..
# అది కేంద్రాన్నే అడగండి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగిరావాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తంచేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలుచేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు

## 'విష' కుట్ర వెనుక ఉక్రెయిన్..?



**రష్యా :** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికుల కు కొత్త గుబులు పట్టుకు ంది. ఇటీవల ఫ్రంట్ లైన్ లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్ల ముందే కుప్పకూలి ప్రాణా లు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడం వల్లే వారు మృతి చెందినట్లు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలా మంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద ఈ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమ్‌ఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలా వచ్చాయి? వారిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డాయి.

### ఉక్రెయిన్‌పై భారీ దాడులు

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500 కేజీల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతిచెందగా.. కనీసం 25 మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకుముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకుని కీవ్ 100కి పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది.



# మద్యం కుంభకోణం కేసు..
## మాజీ సీఎం కుమారుడి అరెస్టు

**రాయ్‌పుర్:** ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఈ ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# డ్యూక్ బంతులను క్షుణ్ణంగా పరిశీలిస్తాం

## తయారీదారులు



తెందుల్కర్- అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య ఇప్పటి వరకు మూడు టెస్టులు జరిగాయి. ఈ మ్యాచ్‌ల్లో డ్యూక్ బంతుల నాణ్యతపై ఇరు జట్ల ఆటగా ళ్లు, మాజీలు సందేహాలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో మూడు మ్యాచుల్లోనూ ఉపయోగించిన డ్యూక్ బంతులను పరిశీలిస్తా మని తయారీదారులు తెలిపారు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు మ్యాచ్ సందర్భంగా టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డ్యూక్ బంతుల నాణ్యత విషయంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ బంతులు చాలా త్వరగా గట్టి దనాన్ని కోల్పోతున్నాయని ఆరోపించాడు. ఇది బ్యాటర్లకు అనుకూలంగా మారుతోందని విమర్శించాడు. 'బంతి త్వరగా ఆకారం మారిపోతే బౌలర్లకు చాలా కష్టం అవుతుంది. పిచ్ కంటే కూడా వేగంగా బంతి షేప్‌ఔట్ అయితే బౌలర్లకు వికెట్లు తీయడం ఇబ్బందికరం. బంతి మెత్తబడితే పేసర్లకు ఎలాంటి సహకారం లభించదు. ఎందుకు ఇలా మారుతున్నాయో అర్థం కావడం లేదు' అని శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా డ్యూక్ బంతుల మీద దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'మేం ఎప్పుడైనా విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ బంతుల విషయంలో సమస్య వచ్చేది. సాఫ్ట్‌గా తయారై ఆకారం మారిపోవడం చూసేవాళ్లం. ఇప్పుడు డ్యూక్స్ విషయంలో ఇలా అవడం సరిగ్గా అనిపిం చడం లేదు. దీనిపై ఏదో ఒక పరిష్కారం కనుక్కోవాల్సిందే' అని బెన్ స్టోక్స్ అన్నాడు. డ్యూక్ బంతుల్లో నాణ్యతా ప్రమాణాలు తగ్గుతున్నాయని ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరాడు. మొదట డ్యూక్ బంతుల తయారీ సంస్థ క్రికెటర్ల వాదనలతో విభేదించి.. కాస్త భిన్నంగా స్పందించింది. 'ఎప్పుడైనా సరే బంతి చెడిపో వాలి. ఇదేమీ రాయి కాదు. ఇలాంటి సమయంలో మ్యాచ్ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. రెండో కొత్త బంతిని 60 నుంచి 70 ఓవర్ల మధ్యే ఇచ్చేలా రూల్స్ మార్చుకోవచ్చు' అని బ్రిటిష్ క్రికెట్ బాల్స్ లిమిటెడ్ యజమాని దిలీప్ జగ్‌జోడియా అన్నాడు. కానీ ఇప్పుడు అతడి స్వరంలో కాస్త మార్పు వచ్చిం ది. 'మేం ఆ మూడు మ్యాచుల్లో ఉపయోగించిన బంతులను పరిశీలిస్తాం. దానిపై మా తయారీ నిపుణులతో సమీక్షిస్తాం. బంతుల తయారీకి వాడే ముడిసరుకులపై కూడా రివ్యూ నిర్వహిస్తాం. ఆపై ఏమైనా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తే.. మేం ఆ దిశగా చర్యలు తీసుకుంటాం' అని జగ్‌జోడియా అన్నారు. టెస్టు క్రికెట్‌లో బంతిని ఎంచుకునే అవకాశం ఆతిథ్య దేశానికి ఉంటుంది. భారత్ ఎస్‌జీ బంతులను ఉపయోగిస్తుంది. ఆస్ట్రేలియా కూకబుర్ర బంతులను వాడుతుంది. అలాగే ఇంగ్లాండ్ డ్యూక్స్ బాల్స్‌ను వినియోగిస్తుంది. ఈ బంతులు సీమ్ అనుకూల పరిస్థితుల్లో చక్కగా స్వింగ్ అవడానికి పెట్టింది పేరు. కానీ ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో మాత్రం డ్యూక్ బంతుల నాణ్యతపై పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.

# యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో దూకుడు తగ్గించాలి

## టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్



ఇంగ్లాండ్‌తో లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 22 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేసిన అతడు, రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. టీమ్‌ఇండియాకు ఒక మంచి ప్రారంభం ఇవ్వడంలో విఫలమయ్యాడు. ఈనేపథ్యంలో యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో తన దూకుడును తగ్గించుకోవాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సూచించాడు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ ఏడు బంతులు ఎదుర్కొని డకౌట్ అయి వెనుదిరిగాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అనవసరంగా పుల్ షాట్‌కు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఇలాంటి దూకుడైన షాట్ల విషయంలోనే నియంత్రణ పాటించాలని దిలీప్ వెంగ్ సర్కార్.. జైస్వాల్‌కు సలహా ఇచ్చాడు. 'యశస్వి జైస్వాల్ అద్భుతమైన ఆటగాడు. కానీ అతడు బ్యాటింగ్‌లో అనవసరమైన దూకుడు స్వభావాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో ప్రతి బంతినీ ఎంతో ఓపికగా ఆడాలి. ఏ చిన్న తప్పిదం చేసినా పెవిలియన్‌కు చేరాల్సి ఉంటుంది. టెస్ట్ క్రికెట్‌లో నిలకడ చాలా ముఖ్యం. సుదీర్ఘ ఫార్మాట్లో నేను అతడి నుంచి మరిన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు రావాలని ఆశిస్తున్నా' అని దిలీప్ వెంగ్ సర్కార్ అన్నాడు. జైస్వాల్ ఇంగ్లాండ్ సిరీస్‌ను లీడ్స్‌లో అద్భుతమైన సెంచరీతో (101) ప్రారంభించాడు. బర్మింగ్‌హామ్ టెస్ట్‌లోనూ 87 పరుగుల స్కోర్ చేశాడు. ఇప్పటివరకు అతడు ఈ సిరీస్‌లో మూడు టెస్ట్ మ్యాచుల్లో 38.83 యావరేజ్‌తో 233 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి.




# అందుబాటులోకి ఐటీఆర్-2 ఆన్‌లైన్ యుటిలిటీ

**దిల్లీ:** ఆదాయపు పన్ను రిటర్నులకు సంబంధించి 2025-26 మదింపు సంవత్సరం కోసం ఆన్‌లైన్ ఫైలింగ్‌కు వీలుగా ఐటీఆర్-2ను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ శుక్రవారం అందుబాటులోకి తెచ్చింది. మూలధన లాభాలు కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు గడిచిన ఆర్థిక సంవత్సరానికి ఈ ఫారం ఉపయోగించి రిటర్నులు దాఖలు చేయొచ్చు. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఉన్న ప్రీ-ఫిల్లడ్ డేటా సాయంతో సులువుగా ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపుదారులు రిటర్నులు సమర్పించొచ్చని ఐటీ విభాగం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గత నెల ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫైలింగ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ యుటిలిటీ ఫారాలను ఐటీ విభాగం అందుబాటులోకి తెచ్చింది. రూ.50 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), ఆడిట్ అవసరం లేని వ్యాపార సంస్థలు ఈ రిటర్నులు దాఖలు చేయొచ్చు. లిస్టెడ్ ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలున్న వ్యక్తులు, సంస్థలూ ఈ ఫారాలను ఉపయోగించొచ్చు. ఇతర మూలధన లాభాలు ఉండి వ్యాపారం, వృత్తి నుంచి వచ్చే ఆదాయం లేని వారు ఐటీఆర్-2 ఫైల్ దాఖలు చేయాల్సి ఉంటుంది. జులై 31 వరకు ఉన్న ఫైలింగ్ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.




# కంటెంట్ క్రియేటర్ల కోసం యూట్యూబ్ 'హైప్'

యూట్యూబ్‌లో కొత్తగా ప్రవేశించిన వారు వీడియోల రీచ్ కోసం నానా తంటాలూ పడుతుంటారు. సబ్‌స్క్రైబర్లు, వ్యూయర్‌షిప్ పెంచుకునేందుకు చేయని ప్రయత్నం ఉండదు. అలాంటి వారి కోసం యూట్యూబ్ కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. తాము చేసిన వీడియోలు ఎక్కువ మందికి చేరేందుకు, ఎక్కువ వీక్షణలు పొందేందుకు 'హైప్' పేరిట కొత్త సదుపాయాన్ని భారత్‌లో అందుబాటులోకి తెచ్చింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా ఉపయోగపడుతుంది?

### ఏమిటీ ఫీచర్?

500 నుంచి 5 లక్షల వరకు సబ్‌స్క్రైబర్లు కలిగిన క్రియేటర్ల కోసం హైప్ ఫీచర్‌ను యూట్యూబ్ తీసుకొచ్చింది. ఈ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించిన ఛానల్‌లో దిగువ భాగంలో కొత్తగా హైప్ అనే బటన్ కనిపిస్తుంది. దీని మీద క్లిక్ చేస్తే కొన్ని వీడియో పాయింట్స్ యాడ్ అవుతాయి. తద్వారా ఆ వీడియో ఎక్కువ మందికి రీచ్ అవ్వడానికి ఉపయోగపడుతుంది. ఒకసారి హైప్ పొందిన వీడియో పాయింట్ల ఆధారంగా టాప్-100 జాబితాలోకి చేరుతుంది. యూట్యూబ్‌లోని ఎక్స్‌ప్లోర్ ట్యాబ్‌లో హైప్ వీడియోల జాబితా కనిపిస్తుంది. తక్కువ సబ్‌స్క్రైబర్ల సంఖ్య కలిగిన ఛానళ్లకు లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలన్న ఉద్దేశంతో యూట్యూబ్ కొన్ని బోనస్ పాయింట్లను కేటాయిస్తుంది.

### ఎలా పనిచేస్తుంది?

యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో చేరిన క్రియేటర్లు ఈ ఫీచర్‌కు అర్హులు. కనీసం 500 నుంచి 5 లక్షల వరకు సబ్‌స్క్రైబర్లు కలిగి ఉండాలి. అర్హత సాధించిన వారికి ఎలాంటి సెటప్ లేకుండా ఆటోమేటిక్‌గా ఛానల్ కింద హైప్ దర్శనమిస్తుంది. హైప్ పొందాలంటే ఆ వీడియో కనీసం 7 రోజుల్లోపు అప్‌లోడ్ అయ్యి ఉండాలి. వ్యూయర్స్ కూడా తాము చూసే వీడియోలకు హైప్ ఇవ్వొచ్చు. లైక్, షేర్ తరహాలో లైక్ బటన్ కిందే ఉండే ఈ 'హైప్' బటన్‌ను క్లిక్ చేయొచ్చు. ఒక వారంలో మూడు ఫ్రీ హైప్‌లు ఇవ్వొచ్చు. వ్యూయర్స్ ఇచ్చిన హైప్ బటన్ ద్వారా ఆ వీడియో లీడర్‌బోర్డులో పైకి వస్తుంది. తద్వారా యూట్యూబ్ రికమెండేషన్‌లోనూ కనిపిస్తుంది.

# బ్యాంక్ షేర్లలో అమ్మకాలు

## 25 వేల దిగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ఈ వారాంతాన్ని ముగించాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. త్రైమాసిక ఫలితాల్లో యాక్సిస్ బ్యాంక్ నికర లాభం క్షీణించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగాయి. దీనికితోడు బలహీన త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయ అనిశ్చితులు కూడా సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ కీలకమైన 25వేల స్థాయిని కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 82,193.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,259.24) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 650 పాయింట్ల నష్టంతో ఓ దశలో 81,608.13 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 501.51 పాయింట్ల నష్టంతో 81,757.73 వద్ద ముగిసింది. నిఫ్టీ 143.05 పాయింట్ల నష్టంతో 24,968.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్ట పోయాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### కారణాలు ఇవే..

- మే, జూన్ నెలల్లో మన మార్కెట్లకు దన్నుగా నిలిచిన విదేశీ సంస్థాగత మదుపర్లు జులైలో సెల్లర్లుగా నిలవడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. మే నెలలో రూ.19,860 కోట్లు, జూన్‌లో రూ.14,590 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌ఐఐలు.. జులైలో మాత్రం ఇప్పటి వరకు నికరంగా రూ.2660 కోట్ల షేర్ల విక్రయాలు జరిపారు.
- నిన్న యాక్సిస్ బ్యాంక్ నికర లాభంలో 3 శాతం క్షీణత నమోదు చేసింది. ఇది ఫైనాన్షియల్ స్టాక్స్‌పై ప్రభావం చూపింది. ఇంట్రాడేలో 6 శాతం మేర నష్టపోయిన యాక్సిస్ బ్యాంక్ షేరు చివరికి బీఎస్‌ఈలో 5.24 శాతం నష్టంతో 1099 వద్ద ముగిసింది. యాక్సిస్ బ్యాంక్ ఎఫెక్ట్.. ఇతర బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లపైనా పడింది.
- అమెరికాతో ట్రేడ్‌డీల్‌పై రోజులు గడుస్తున్నా స్పష్టత రాకపోవడం, అంతర్జాతీయంగా చమురు ధరలు మళ్లీ 70 డాలర్ల స్థాయికి చేరడం వంటివి మన స్టాక్ మార్కెట్ సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి.

# ఈవీపై చైనా ఉడుంపట్టు

## బ్యాటరీ టెక్నాలజీలపై ఆంక్షలు..



ప్రపంచ విద్యుత్తు వాహనాల మార్కెట్‌ను చైనా తన గుప్పిట బంధించే ప్రయత్నాన్ని వేగవంతం చేసింది. ఈక్రమంలో డ్రాగన్ ఈవీలకు గుండె వంటి బ్యాటరీ టెక్నాలజీలను బంధిస్తోంది. తాజాగా ఎనిమిది రకాల వాహన బ్యాటరీలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం చైనా సరిహద్దులు దాటకుండా ఆంక్షలు విధించింది. వాస్తవానికి ఆరు నెలల క్రితమే ఆ దేశం కొన్ని ఆంక్షలను అమల్లోకి తీసుకొచ్చింది. అయితే.. ఇప్పుడు ఆ టెక్నాలజీలను వాడి బ్యాటరీలను ఉత్పత్తి చేసేవారు వాటిని విదేశాలకు ఎగుమతి చేసే ముందు చైనా ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఈవిషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్టు పత్రిక ఓ కథనంలో పేర్కొంది. చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటన ప్రకారం.. వాణిజ్యం, ఇన్వెస్ట్‌మెంట్, సాంకేతికత సహకారం రూపంలో ఇతర దేశాల్లోని సంస్థలకు టెక్నాలజీ బదిలీలకు కచ్చితంగా ప్రభు త్వం జారీ చేసే లైసెన్స్‌లు అవసరం అని వెల్లడించింది.

చైనా ఆంక్షలు విధించిన టెక్నాలజీల్లో కొన్ని లిథియం అయాన్ బ్యాటరీలో కీలకమైన కాథోడ్స్ తయారీకి వినియోగిస్తారు. అదే శక్తి బ్యాటరీ పనితీరును నిర్ణయిస్తుంది. దీంతోపాటు కాథోడ్స్ తయారీ వినియోగించే కొన్ని పదార్థాలకు వాడే సాంకేతికతను కూడా చైనా అణిచిపెట్టింది. వీటిల్లో లిథియం అయాన్ పాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ), లిథియం మాగ్నెస్ ఐరన్ పాస్ఫేట్ (ఎల్ఎంఎఫ్‌పీ), ఇతర పాస్ఫేట్ ఆధారిత మెటీరియల్ తయారీ కి వాడేవి, పనితీరు అంచనావేసే ప్రమాణాలు, ఇతర రసాయ న సమ్మేళనాలపై ఆంక్షలు వర్తింపజేసింది. లిథియం ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ను బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకొంది. ఇక సెమీకండెక్టర్ల తయారీ మెటీరియల్‌కు వినియోగించే గాలియం ఉత్పత్తి, ఐయాన్ ఎక్స్ఛేంజీ టెక్నాలజీని నియంత్రిస్తోంది.

### చైనాలోనే అత్యధిక విద్యుత్తు వాహనాల ఉత్పత్తి

వాస్తవానికి ప్రపంచ విద్యుత్తు వాహనాల బ్యాటరీ పరిశ్రమలో చైనా ఆధిపత్యానికి ఈ ఆంక్షలే పునాదులుగా మారాయి. వీటిల్లో ముఖ్య పాత్రను కాథోడ్ టెక్నాలజీలే పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎల్ఎఫ్‌పీ, ఎల్ఎంఎఫ్‌పీ 95 శాతం ఉత్పత్తి సామర్థ్యం చైనాలో ఉంది. ఇక ఎల్ఎఫ్‌పీ ఆధారిత 76.6 శాతం విద్యుత్తు వాహనాలు ఇక్కడే ఉత్పత్తి అయ్యాయి. వీటిల్లో టెస్లా వై మోడల్ కూడా ఉంది. ఇక ఎల్ఎంఎఫ్‌పీ భవిష్యత్తు టెక్నాలజీ. సంప్రదాయ మెటీరియల్‌తో పోలిస్తే.. ఇది బ్యాటరీ లో విద్యుత్తు సాంద్రతను 15-20 శాతం పెంచుతుంది. ప్రపంచ లిథియం రిజర్వుల్లో 16 శాతం బీజింగ్ వద్ద ఉండగా.. ప్రపంచంలోని కాథోడ్స్ ఉత్పత్తిలో 70 శాతం అక్కడే జరుగుతోం దని అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ చెబుతోంది. బ్యాటరీ ఖరీదులో దాదాపు 30-40శాతం ఈ కాథోడ్స్ ధరే ఉంటుంది. వీటిపై నియంత్రణ బీజింగ్‌కు కలిసొచ్చే అంశం.

### పట్టు చేజారకుండా..

ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల మార్కెట్‌ను దక్కించుకొనేందుకు ఎన్నడూలేనంత పోటీ నెలకొంది. అమెరికా, ఐరోపా సమాఖ్య, జపాన్ వంటివి చైనా కంపెనీలు స్థానికంగా బ్యాటరీలు తయారుచేయాలని ఒత్తిడి పెంచాయి. దీంతో తాజాగా చైనా విధించిన ఆంక్షలతో.. ఆయా దేశాల్లోని తయారీదారులు సొంతంగా సప్లై చైన్‌ను నిర్మించుకోవడం కష్టతరంగా మారుతుంది. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌లో కీలకమైన అయస్కాంతాలపై కూడా చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. వీటిని విద్యుత్తు కార్లు, గాలిమరలు, ఎలక్ట్రానిక్స్‌లో వినియోగిస్తారు. వీటి ఎగుమతులకు చైనా నిదానంగా అనుమతులు ఇవ్వడం విదేశీసంస్థలకు తలనొప్పిగా మారింది. చైనా ఆంక్షల ఫలితం భారత మార్కెట్ల పైనా పడింది. చాలా కార్ల తయారీ సంస్థలకు అయస్కాంతాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దేశీయంగానే బ్యాటరీల తయారీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.18,000 కోట్ల ఇన్సెంటివ్‌ల పథకం కూడా బీజింగ్ సహకారం అందకపోతే మందగించే అవకాశం ఉంది.




# మరోసారి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్

## ఆగస్టులో 0.25శాతం కోతకు ఛాన్స్

**ముంబయి:** ఈ ఏడాది అంచనాలకు మించి ఆనందాన్ని ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ఆ సంతోషాన్ని మరికొంత కాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులోనూ వడ్డీ రేట్ల కోత ఉండొచ్చని సమాచారం. వచ్చే నెలలో జరగనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) తగ్గించే అవకాశం ఉన్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ అంచనా వేసింది. "ప్రస్తుతం భారత్‌లో వృద్ధి అవుట్‌లుక్ మిశ్రమంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లో వినిమయ డిమాండ్ బలహీనంగా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పటిష్టంగా కొనసాగుతోంది. అమెరికాకు ఎగుమతులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కానీ, ఇతర ప్రాంతాలకు మాత్రం ఇంకా ఆశించిన స్థాయిలో ఎగుమతులు జరగట్లేదు. ఈ పరిణామాలతో పాటు ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. రేట్ల కోతకు ఆగస్టు సరైన సమయమని ఆర్‌బీఐ భావించే అవకాశం ఉంది" అని ఐసీఐసీఐ తమ నివేదికలో పేర్కొంది. వచ్చే నెలలో జరిగే ఎంపీసీ సమావేశంలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించి.. 5.25 శాతానికి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గత ద్రవ్య పరపతి విధాన సమీక్ష తర్వాత నుంచి ద్రవ్యోల్బణం అంచనాలను మించి తగ్గుముఖం పట్టిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇది 2.9 శాతం ఉండొచ్చని ఐసీఐసీఐ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 3.7శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గతంలో అంచనా వేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1% తగ్గింది. ఈ రేటు ఆధారంగా బ్యాంకులు గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్ల సవరిస్తాయి. ఆర్‌బీఐ కల్పించిన ప్రయోజనాన్ని బ్యాంకులు పూర్తిగా తమ ఖాతాదార్లకు బదలాయిస్తే, సామాన్యులకు ఆయా రుణాలపై నెలవారీ కిస్తీల భారం తగ్గుతుంది. ఇప్పుడు వచ్చే నెలలోనూ రెపో రేటులో కోత ఉంటే.. ఈ రుణగ్రహీతలకు మరింత ఉపశమనం లభించనుంది.




# రిలయన్స్ రిటైల్ చేతికి కెల్వినేటర్ బ్రాండ్

**దిల్లీ:** దేశీయ కన్జ్యూమర్ డ్యూరబల్ బ్రాండ్ కెల్వినేటర్‌ను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ శుక్రవారం ప్రకటించింది. ఎంత మొత్తానికి కొనుగోలు చేసిందీ మాత్రం వెల్లడించలేదు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం హోమ్ అప్లయన్సెస్ మార్కెట్‌లో తమ వృద్ధికి ఈ కొనుగోలు ఉపయోగపడుతుందని రిలయన్స్ రిటైల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇంట్లో వినియోగించే ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ విభాగంలో కెల్వినేటర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందింది. దేశీయంగా అత్యాధునిక సాంకేతికత, మెరుగైన పనితీరు, నాణ్యత విషయంలో పేరెన్నికగన్న కెల్వినేటర్ 1970, 80ల్లో 'ది కూలెస్ట్ వన్' ట్యాగ్‌లైన్‌తో ఐకానిక్ బ్రాండ్ గుర్తింపు పొందింది. అలాంటి బ్రాండ్ దేశంలో విస్తృత రిటైల్ నెట్‌వర్క్ కలిగిన రిలయన్స్‌తో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని రిలయన్స్ వెంచర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ పేర్కొన్నారు. దీనివల్ల ప్రీమియం గృహోపకరణాల మార్కెట్‌లో కంపెనీ గణనీయమైన వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

# సినిమా
# CINEMA

రాజముద్ర
www.rajamudranews.com
తెలుగు దిన పత్రిక




## 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్



తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష –టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## 14 లోకాలు.. 'విశ్వంభర' స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. ఈ సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. "మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటివరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?" అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



## సినీ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

హైదరాబాద్: టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను కొన్ని రోజుల క్రితం ఆస్పత్రిలో చేర్చారు. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారని ఆయన కుమార్తె ఇటీవల మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే. వైద్య సేవలు పొందలేని దీన స్థితిలో ఉన్నామని, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరారు. ఫిష్ వెంకట్ అసలు పేరు మంగలంపల్లి వెంకటేశ్. ముషీరాబాద్ మార్కెట్‌లో చేపల వ్యాపారంతో ఫిష్ వెంకట్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ముషీరాబాద్‌లో నివాసం ఉంటున్న వెంకట్.. నటుడు శ్రీహరి ద్వారా సినీపరిశ్రమలోకి వచ్చారు. డైరెక్టర్ వీవీ వినాయక్ ఆయన్ను నటుడిగా పరిచయం చేశారు. వెంకట్ వందకు పైగా చిత్రాల్లో హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీప్రియులను అలరించారు. ఆది, దిల్, బన్ని, అత్తారింటికి దారేది, డీజే టిల్లు తదితర హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.




## 'ఛావా'ను బీట్ చేసిన 'టూరిస్ట్ ఫ్యామిలీ'

ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్‌ను సొంతం చేసుకున్న సినిమాల్లో ఒకటి 'ఛావా'. అయితే.. లాభాల్లో ఈ సినిమా రికార్డును ఓ చిన్న సినిమా బ్రేక్ చేసింది. బడా హీరోల సినిమాలకు వచ్చిన లాభాలతో పోలిస్తే ముందు వరుసలోకి వచ్చి అందరి దృష్టిని ఈ సినిమా ఆకర్షిస్తోంది. నిర్మాణ వ్యయం కంటే 1200 శాతం ఎక్కువ వసూళ్లను సొంతం చేసుకుని నిర్మాతకు కాసుల పంట కురిపించింది. అదే 'టూరిస్ట్ ఫ్యామిలీ'. బాలీవుడ్‌లో ఈ ఏడాది సల్మాన్ ఖాన్ నటించిన 'సికందర్', అక్షయ్ కుమార్ నటించిన 'హౌస్‌ఫుల్ 5' సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వీటికి మించి 'ఛావా' 2025లో గొప్ప విజయాన్ని సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వసూళ్లు రాబట్టింది. రూ.90 కోట్లతో రూపొందిన ఈ సినిమా 800 శాతం లాభాలతో రూ.800కోట్లకు పైగా కలెక్షన్లు సొంతం చేసుకున్నట్లు సినీ వర్గాలు వెల్లడించాయి.



## రామయణంలో సీతగా సాయిపల్లవి

### గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు– వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె–క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, –టె–క్నికల్ టీ–మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ–వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.

## సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.





## నాన్న అది అర్థం చేసుకోలేకపోయారు

### అనసూయ

తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ వ్యాఖ్యాత, నటి అనసూయ భావోద్వేగానికి లోనయ్యారు. తన కుటుంబం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో పాల్గొన్న ఆమె పర్సనల్, ప్రొఫెషనల్ జర్నీని గుర్తుచేసుకున్నారు. "ప్రతి ఒక్కరికీ సమస్యలుంటాయి. ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాణం. ప్రస్తుతం నేను కావాల్సిన వస్తువులు కొనుకుంటున్నా. ఎక్కడికి కావాలంటే అక్కడకు వెళ్లగలుతున్నా. పెద్ద కారు, ఇల్లు.. ఇవన్నీ టీమ్ వర్క్‌తోనే దక్కాయి. మీరు (అభిమానులు) కూడా నా టీమ్. కుటుంబ సభ్యుల మోసం వల్ల నాన్న అప్పట్లో తనకంటూ కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. హైదరాబాద్ రేస్ క్లబ్‌లో ట్రైనర్‌గా పని చేసేవారు. మాకు 12 గుర్రాలు ఉండేవి. రేస్ కారణంగా.. ఆర్థికంగా ఏ రోజు ఎలా ఉండేదో తెలియని పరిస్థితి. జీవితంలో స్థిరత్వం చాలా ముఖ్యం. నాన్న అది అర్థం చేసుకోలేకపోయారు. బాబు పుట్టలేదన్న బాధ కూడా ఉండేది. నాన్నంటే నాకు ప్రేమ. ఆయన హ్యాండ్సమ్. ఆయన అందమే నాకు వచ్చిందనుకుంటున్నా. నాన్న నుంచి క్రమశిక్షణ, అమ్మ నుంచి నిబద్ధత నేర్చుకున్నా" "నా జీవితంలో టర్నింగ్ పాయింట్ నా పెళ్లి. తెలుగు సినిమాల్లో ఎక్కువగా బిహార్ వాళ్లు విలన్‌గా కనిపిస్తుంటారు (నవ్వుతూ). కానీ, నేను ప్రేమించి మరీ బిహార్ వ్యక్తిని పెళ్లి చేసుకున్నా. ప్రతి విషయంలోనూ ఆయన నాకు సపోర్ట్ చేస్తుంటారు. పెళ్లై, అమ్మానాన్నలకు దూరమయ్యాక వాళ్ల విలువ తెలిసింది" "ఎంబీఏ చదువుతున్నప్పుడు ఓ విజువల్ ఎఫెక్ట్స్ కంపెనీలో హెచ్‌ఆర్‌గా ఇంటర్న్‌షిప్ చేశా. అక్కడే దర్శకులు సుకుమార్, త్రివిక్రమ్, మెహర్ రమేశ్‌లాంటి వారు పరిచయమయ్యారు. 'ఆర్య 2'లోని ఓ పాత్ర కోసం సుకుమార్ సంప్రదించారు. సినిమా రంగంపై అప్పుడున్న సందేహాలతో నటించేందుకు అంగీకరించలేదు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com